డీసీఎమ్మెఎస్ షట్టర్ల లీజు భాగోతంపై నేడు విచారణ

- విచారణకు త్రిసభ్య కమిటీ వేసిన కలెక్టర్
- అగ్రిమెంట్లపై లీజుదారుల వివరణ తీసుకోనున్న కమిటీ
- 'నమస్తే' కథనానికి స్పందన

హుజూరాబాద్, జూలై 2: డీసీఎమ్మెఎస్ అధికారులు, పాలకవర్గం ఒంటెద్దు పోకడలపై గత మే 24న 'అంతా మా ఇష్టం' అని 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక సమర్పించాలని డీసీవో రామానుజచార్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. డీసీఎమ్మెఎస్ కాంప్లెక్స్ నిర్మాణ సమయంలో బహిరంగ వేలం వేసి షట్టర్లను లీజుకు ఇచ్చినప్పుడు ఉన్న నిబంధనలేమిటి? ఇప్పుడు వాటిని అతిక్రమించి ఇబ్బడిముడిగా కిరాయిలెందుకు పెంచినట్టు? ముఖ్యంగా ఒకే బ్లాకులో ఒకేరకం కొలతలు ఉన్న షట్టర్ల అద్దె విషయంలో భారీగా తేడాలేందుకున్నాయి. ఈ విషయంలో అధికారుల అత్యుత్సాహం చూపించడంలో ఆంతర్యమేమిటి? అనే దానిపై విచారణ చేయాలని కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల్లో ఉన్నాయి. ముగ్గురి అధికారులతో కూడిన ఓ బృందాన్ని డీసీవో విచారణ వేయగా, ఎన్నికల బీజీలో కొంత ఆలస్యమైంది. అయితే బుధవారం విచారణ కమిటీ హుజూరాబాద్‌కు రానుండగా, డీసీఎంఎస్ కార్యాలయంలో లీజుదారులతో కమిటీ సమావేశమై పూర్తి వివరాలు తెలుసుకోనున్నారు. తనలాగా చాలా మంది బాధితులు ఉన్నారని.. విచారణ చేసి న్యాయం చేయాలని.. 'నమస్తే'లో కథనం రాకముందు మురికి అనిల్‌కుమార్ అనే బాధితుడు డీసీఎమ్మెఎస్ అధికారులు తనకు చేసిన అన్యాయంపై డీసీవోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. దీనికి స్పందించిన డీసీవో ఫీల్డ్ ఆఫీసర్ అలీని విచారణకు ఆదేశించారు. అయితే అలీ హుజూరాబాద్‌కు వచ్చి విచారణ చేసిన సమయంలో డీసీఎమ్మెఎస్ అధికారులు అతడిని తప్పుదోవ పట్టించారని, బాధితుల దగ్గరికి వెళ్లకుండా రిపోర్టు తయారు చేసి అందజేశారని అనిల్ పేర్కొన్నాడు. డీసీఎమ్మెఎస్ అధికారులు చేసిన అక్రమాలు పూర్తిగా బహిర్గతం కావాలంటే.. తన ఒక్కడినే కాకుండా లీజుదారులను కూడా విచారణలో భాగస్వాములను చేయాలని అనిల్ కోరుతున్నాడు.

కమిటీ వేయడంతో లీజుదారుల సంతోషం

కలెక్టర్ పమేలా సత్పతి విచారణకు త్రిసభ్య కమిటీని వేయడంతో లీజుదారులు సంతోషంగా ఫీలయ్యారు. కమిటీ తమ బాధలను తెలుసుకోనేందుకు హుజూరాబాద్‌కే వస్తుండడంతో ఆనందంలో ఉన్నారు. డీసీఎమ్మెఎస్ అధికారులు చేసిన అన్యాయంపై కమిటీ ముందు గొంతువిప్పేందుకు సిద్ధమయ్యారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి సహకరించాలి

ఎస్సీల సంక్షేమంపై సమీక్ష నిర్వహిస్తున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్
- ఎస్సీ సంక్షేమ పథకాల అమలు, తదితర అంశాలపై జిల్లా యంత్రాంగంతో సమీక్ష

కలెక్టరేట్, జూలై 2 : దేశంలో అణగారిన వర్గాల జాబితాలో మొదటి స్థానంలో ఉండే షెడ్యూల్డ్ కులాల ప్రజల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ కోరారు. ఎస్సీ కులాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారులకు అందుతున్న తీరు, వారిపై జరుగుతున్న దాడుల నుంచి అధికారులు కల్పిస్తున్న రక్షణ, తదితర అంశాలపై జిల్లా యంత్రాంగంతో మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 2018(18)ఏ యాక్టు ప్రకారం ఎస్సీలు ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేసి, ఎఫ్ఐఆర్ చేయాలనే ఆదేశాలు అమలు చేయాలన్నారు. ఎస్సీలకు పంపిణీ చేసిన అసైన్‌మెంట్ భూములు ధరణిలో నమోదు చేసి, వారికి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. అత్యాచార ఘటనల్లో బాధితులకు అందాల్సిన ఆర్థిక సాయంపై, అట్రాసిటీ కేసుల నమోదు, పరిశీలనపై, హత్యలు, ఇతర ఘటనల్లో దోషులపై తీసుకున్న చర్యలపై సమీక్షించినట్లు వెల్లడించారు. పదోన్నతులు, బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీల వివరాలు అందజేయడంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులకు గడువు విధించినట్లు తెలిపారు. పక్షం రోజుల్లో పూర్తి వివరాలు అందజేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. లేనిపక్షంలో కమిషన్ తీసుకునే చర్యలకు వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. ఎస్సీలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే, సత్వరమే స్పందించి, కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. అనంతరం పలు ఎస్సీ సంఘాల ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసులు సత్వరమే స్పందించి, వారికి న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పలు శాఖల అధికారులతో ఎస్సీ సంక్షేమంపై తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిరుపేద ఎస్సీలకు బ్యాంకర్లు చేయూతనందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లైంగిక దాడులు, హత్యలకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం చేయడంతో పాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాసుబుక్కులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్డీవోలు కుందారపు మహేశ్వర్, రమేశ్‌బాబు, సీపీవో కొమురయ్య, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణం కోసం ఎస్సీ కమిషన్ సభ్యుడికి వినతి

కమాన్‌చౌరస్తా, జూలై 2: జిల్లా కేంద్రంలోని మమతా టాకీస్ వెనుకాల అంబేద్కర్ భవన నిర్మాణానికి 2001లో కేటాయించిన భూమికి ప్రహరీ నిర్మించి, ఆక్రమణ దారుల నుంచి రక్షించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌కు ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో విన్నవించారు. స్పందించిన ఆయన డిప్యూటీ డైరెక్టర్, ఆర్డీవోకు ఆదేశాలు జారీచేశారు. ఇక్కడ ఎస్సీ ఇంటలెక్చువల్ ఫోరం సభ్యులు కొమురయ్య, నాగరాజ్, శ్రీనివాస్, కుమారస్వామి, రాజయ్య, రాజేందర్, ఆనందరావు, దేవేందర్, సురేశ్, ఈశ్వరయ్య, కిష్టయ్య, చంద్రయ్య, శంకర్ ఉన్నారు.

జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయ, గణపతి దంపతులను సన్మానిస్తున్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి. చిత్రంలో జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు

జడ్పీ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

ఐదేళ్లపాటు సేవలందించిన జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయతో పాటు జడ్పీటీసీలు, ఎంపీపీల పదవీ కాలం ఈ నెల 5తో ముగుస్తున్న సందర్భంగా మంగళవారం చివరి జడ్పీ సమావేశంలో వారిని మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఘనంగా సన్మానించారు. జ్ఞాపిక అందించి శాలువాతో సత్కరించారు.

నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

చిగురుమామిడి, జూలై 2: మండలంలో బుధవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించనున్నారని ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట జాతీయ జెండా గద్దె ఆవిష్కరిస్తారని, అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఐదేళ్ల పాటు సేవలందించిన ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులతో పాటు అన్ని శాఖల అధికారులు, పార్టీలకు అతీతంగా నాయకులు, మండల ప్రజలు హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

తెలంగాణచౌక్, జూలై 2: రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాలయాల్లో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటి నియంత్రణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమాసాహెబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వివిధ రకాల పేర్లతో అనుమతులు లేకుండా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించడంలో రాష్ట్ర విద్యాశాఖ విఫలమైందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టలేకపోతే దశల వారీగా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో నగర కార్యదర్శి రవీందర్‌నాయక్, నాయకులు శ్రీనివాస్‌నాయక్, సురేశ్, రాజు, ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

కమాన్‌చౌరస్తా/ తెలంగాణచౌక్/ శంకరపట్నం, జూలై 2: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మచ్చ రమేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ఓల్డ్ హైస్కూల్‌ను జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం సందర్శించారు. పాఠశాలలోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విద్యా రంగానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. పాఠశాలలో మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఎలా విద్యనభ్యసిస్తారని ప్రశ్నించారు. దేశంలోనే విద్యా శాఖ మంత్రి లేని రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని ఏద్దేవా చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు హేమంత్, సందీప్‌రెడ్డి, సంపత్, సురేశ్ పాల్గొన్నారు. అలాగే శంకరపట్నం మండలం కన్నాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ముందుంటామన్నారు. ఇక్కడ పలువురు నాయకులు ఉన్నారు.

నేటి నుంచి సెమిస్టర్ పరీక్షలు

తెలంగాణచౌక్, జూలై 2: డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగో సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ఈ నెల 9 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అభ్యాసకుల సహాయ కేంద్రం అధికారి డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌ను ఆల్‌లైన్‌లో పొందాలని సూచించారు. ఎస్సారార్ కళాశాలలోని పరీక్ష కేంద్రంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం వరకు పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు.

'ఉత్తర తెలంగాణకు అన్ని రంగాల్లో అన్యాయం'

తెలంగాణచౌక్, జూలై 2: ఉత్తర తెలంగాణకు అన్ని రంగాల్లో జరుగుతున్న అన్యాయంపై ఉద్యమం చేపడుతామని ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవ్‌మెంట్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఉత్తర తెలంగాణలోని సహజ వనరులు, ఖనిజ సంపదను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా వెనక్కు నెట్టి వేస్తున్నారని, అయినా రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నీళ్లు, బొగ్గు ఉన్న ఉత్తర తెలంగాణలో పరిశ్రమలు ఎందుకు స్థాపించడం లేదని ప్రశ్నించారు. కోటీ ఎనభై లక్షల జనాభా ఉన్న ఉత్తర తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమం చేపట్టడానికి త్వరలో మేధావులతో చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్ టీం పర్యటన

తిమ్మాపూర్, జూలై 2: మండలంలోని రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నల్లగొండ, నుస్తులాపూర్ గ్రామాల్లో ఆపరేషన్ ముస్కాన్ టీం పర్యటించింది. ఆ గ్రామాల్లోని దుకాణాలు, దాబాలు, హోటళ్లలో తనిఖీలు చేశారు. సమీప పాఠశాలలను సందర్శించి, బడి మానిన పిల్లల గురించి ఆరా తీశారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ, తప్పిపోయిన పిల్లలను గుర్తించడానికి జూలై 1 నుంచి ఆపరేషన్ ముస్కాన్-10 మొదలైందని తెలిపారు. పిల్లలను బడికి పంపాలని, ఫోన్లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. 14ఏండ్ల లోపు పిల్లలను ఎక్కడా పనిలో పెట్టుకోవద్దని చెప్పారు. బడి బయట పిల్లలు ఉన్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ డయల్ 100కు లేదా 1098 కి గాని సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ చక్రధర్ రెడ్డి, ఆపరేషన్ ముస్కాన్ టీం స్వప్న, కరీం, సాగర్, రజిత పాల్గొన్నారు.

వైభవంగా అపర ఏకాదశి

కమాన్‌చౌరస్తా, జూలై 2 : జిల్లా కేంద్రంలోని తిరుమల్‌నగర్ మయూరగిరి పీఠం శ్రీ నిలయంలో జ్యేష్ఠ బహుళ అపర ఏకాదశి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. జ్యోతిష వాస్తు ఆగమ శాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచారి స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి నారాయణమూర్తికి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం అత్యంత వైభవంగా జరిగాయి. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దైవ దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. లోకమంతా సుభిక్షంగా ఉండాలని లోక కల్యాణార్థం ఈ ఏకాదశి వ్రతాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శ్రీరామ సేవా తరంగి ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణమాచార్యులు, గీతాచార్యులు, రమేశ్, పండితులు పాల్గొన్నారు.

శంకరపట్నం ఎంఈవోగా మధుసూదనాచారి

శంకరపట్నం, జూలై 2: మండల అదనపు విద్యాధికారిగా ఎం మధుసూదనాచారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విద్యాధికారిగా పని చేసిన కేతిరి నర్సింహారెడ్డికి సొంత స్థానం కనుకులగిద్ద స్కూల్ హెచ్ఎంగా రివర్షన్ ఇచ్చారు. కాగా, మధుసూదనాచారి మానకొండూర్ మండలం వేగురుపల్లి హైస్కూల్ పీజీ హెచ్ఎంగా పని చేస్తున్నారు. ఈయనకు శంకరపట్నంతో పాటు ఆరు మండలాలకు అదనపు విద్యాధికారిగా విధులు కేటాయించారు. మండల ఎంఈవోగా విధుల్లో చేరిన ఆయనను ఎంఆర్‌సీ సిబ్బంది పరిచయం చేసుకోగా, పలువురు అభినందనలు తెలిపారు.

సైదాపూర్ ఎంఈవోగా శ్రీనివాస్‌రెడ్డి

సైదాపూర్, జూలై 2: మండల ఎంఈవోగా నియామకమైన కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఎంఆర్‌సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గంగాధర, జూలై 2: గంగాధర లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గర్శకుర్తిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు 95 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 28 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి దవాఖానకు తరలించినట్లు క్లబ్ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రవణ్ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కరీంనగర్ రూరల్, జూలై 2: మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Shanigaram Sammaiah, S/o: Rajaiah, Age: 62 years, Occ: Coolie, R/o: H.No. 12-349/2, Huzurabad village and mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

In Huzurabad village & Municipality limits, in survey number 2364/F, a vacant house plot to an extent of 78.35 Square yards its equivalent to an extent of 65.50 Square meters, within the boundaries.

North: Plot of Gadipe Suguna
South: Kaluva
East: Plot of Lingaiah
West: 18-'0" width Road
is situated at Huzurabad village and mandal of Karimnagar dist

Date: 02-07-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

ఆసియా క్రీడల్లో యోగాకు చోటుపై సంబురాలు

కొత్తపల్లి, జూలై 2 : ఆసియా క్రీడల్లో యోగాకు చోటు కల్పించడంతో హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సంబురాలు జరుపుకొన్నారు. సీనియర్ యోగా క్రీడాకారులతో పాటు విద్యార్థులు, కోచ్‌లు వ్యాయామ ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ మాట్లాడుతూ, ఏషియన్ క్రీడలో యోగాకు చోటు కల్పించడంలో చొరవ తీసుకున్న భారత ఒలింపిక్ సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సిద్ధారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీ జనార్దన్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు టీ రమేశ్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నీల ప్రసాద్, యోగా కోచ్ కిష్టయ్య, పలు క్రీడా కోచ్‌లు ఇందిరా, పవన్, సాయి, సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి'

చొప్పదండి, జూలై 2: పట్టణంలోని సమీకృత షెడ్యూల్డ్ కులాల సంక్షేమ వసతి గృహానికి చెందిన ఎస్సీ విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరిస్తూ బడిలో చేర్చుకోనని చెబుతున్న చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మంగళవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయుడి వైఖరితో పేద దళిత విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని, జిల్లా విద్యాశాఖాధికారి తక్షణం స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవడంతోపాటు సమీకృత సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రవేశాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో కొలిమికుంట ఎంపీటీసీ తోట కోటేశ్, నాయకులు గొల్ల సునంద గట్టయ్య, బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు మొగిలి మహేశ్, మాజీ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి భూమిరెడ్డి, గుండె వెంకటేశ్, మ్యకల రాములు, గసికంటి రవి తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' ఏమైంది?

కలెక్టరేట్, జూలై 2: అధికారంలోకి రాగానే రైతులకు ఏడాదికి రూ.15వేల రైతు భరోసా విడుదల చేస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలని తెలంగాణ రైతు సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం.నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని సీతారాంపూర్‌లో గల ఆసంఘం ఉమ్మడి జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పదాధికారుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా రైతు సంఘాల ప్రతినిధులు మాతంగి సాయిలు, తడగొండ లింగారావు, సిహెచ్.స్వామిరావు, తడిగొప్పుల అంజయ్య, మేకల రాములు యాదవ్, ముత్యంరావు, ఎడ్మ సత్యం, పుట్ట మహేందర్, శేఖర్, విజయమోహన్‌రావు, తక్కళ్లపల్లి మాధవరావు, రాజేందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, కంకణాల విజయభాస్కర్‌రెడ్డి తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్‌లపై స్పెషల్ డ్రైవ్

రాంనగర్, జూలై 2: ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సీపీ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీముల్ల ఖాన్, పర్స రమేశ్, ఆర్ఐ స్వామి, ఆర్ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐ ఇషాక్ అహ్మద్, సిబ్బందితో కరీంనగర్ పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ నిర్వహించి రియలైజేషన్ ఫైన్స్, నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ వాహనాలపై తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, సౌండ్ పొల్యూషన్, వెహికిల్స్‌పై ఉన్న ఈ చలాన్లు సుమారు 72 వాహనాలకు ఆన్‌లైన్ ద్వారా జరిమానా కట్టించారు. నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్, సౌండ్ పొల్యూషన్ ఉంటే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీముల్ల ఖాన్ హెచ్చరించారు.

బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

శంకరపట్నం/ మానకొండూర్ రూరల్, జూలై 2: శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామానికి చెందిన కరివేద సదాశివరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. సదాశివరెడ్డి హఠాన్మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బసవయ్య, తిరుపతి, తదితరులు ఉన్నారు. అలాగే మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లికి చెందిన గర్రెపల్లి శంకర్ లింగం తల్లి రాజమ్మ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. ఆయన వెంట బత్తిని శ్రీనివాస్ గౌడ్, పెంచాల రాజయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325755

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

ప్రతి రైతుకూ 'రైతు భరోసా' ఇవ్వాల్సిందే

గంగాధరలో ప్రత్యేకాధికారి అక్బరుద్దీన్‌కు తీర్మాన పత్రం అందజేస్తున్న సింగిల్ విండో చైర్మన్ బాలాగౌడ్

ఇల్లందకుంట, జూలై 2: పంటలు సాగు చేసిన ప్రతి రైతుకూ రైతు భరోసా ఇవ్వాల్సిందేనని కేడీసీసీబీ వైస్ చైర్మన్ పింగళి రమేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసాపై ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రైతుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేడీసీసీబీ వైస్ చైర్మన్ మా